## రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

**ఘట్‌కేసర్, జనవరి1:** మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వెంటనే చేయాలని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషా పూర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మొండిచేయి చూపిందని ఆయన ఆరోపించారు. మండల రైతు సేవా సహకార సంఘంలో ఉన్న 1230 మంది రైతులలో ఏ ఒక్కరికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో భూమిలేని రైతు కూలీలు, నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామన్న హామీకి అతిగతి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ఆదుకుంటే అధికారంలోకి రాగానే రూ.15 వేలు ఇస్తామని ప్రగల్బాలు పలికి నేటికీ అమలు చేయకపోవటంతో రైతులు అప్పుల పాలవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్ఎఫ్‌సీనగర్ బీ-1 పార్కు అభివృద్ధికి చర్యలు



పార్కులో వాకింగ్ ట్రాక్‌ను శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది.

**ఘట్‌కేసర్, జనవరి 1:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్ బీ–1 కాలనీ పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బీ–1 కాలనీ పార్కులో స్థానికుల కోరిక మేరకు వాకింగ్ ట్రాక్, క్రీడా కోర్టులు, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను బుధవారం ఆయన పరిశీలించారు. బీ–1 పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను గతంలో నిర్మించగా వర్షం వల్ల దెబ్బతినటంతో పునర్నిర్మించేందుకు బుధవారం పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలు, వృద్ధులు సులువుగా వాకింగ్ చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. క్రీడా కోర్టులు, ఓపెన్ జిమ్ కొరకు పార్కులోని స్థలాన్ని పూర్తిగా చదును చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కాలనీలోని అన్ని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చనున్నట్లు చెప్పారు. కాలనీలో విద్యుత్, డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

## డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

**చర్లపల్లి, జనవరి1:** చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామని జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లికి చెందిన వివిధ కాలనీలకు చెందిన కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను కలిసి స్థానిక మహిళలు పలు సమస్యలను వారికి వివరించారు. అనంతరం వారిని స్థానిక మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని వారు తెలిపారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు నవనీత, సత్తెమ్మ, మున్నీలతో పాటు చర్లపల్లికి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను కలిసిన చర్లపల్లి డివిజన్‌కు చెందిన నాయకురాళ్లు



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



ఎదులాబాద్ లోని శ్రీరంగనాయక స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు.



శామీర్‌పేట: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని తూంకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ వాణీవీరారెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త..కొత్తగా..

- ఘనంగా 'నూతన' వేడుకలు
- ఆలయాల్లో భక్తుల సందడి
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ



ఘట్‌కేసర్: బాలాజీనగర్ లోని గీతా మందిర్ వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని.



మాజీ మంత్రి, బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్.



తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మంద సంజీవరెడ్డి



శామీర్‌పేట: సేవ్‌ఆల్ రీచ్‌ఆల్ ఆశ్రమంలో అనాథలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఉద్యమకారులు అఫ్జల్‌ఖాన్, నర్సింహారెడ్డి, శశికాంత్‌యాదవ్

**జోన్‌బృందం జనవరి 1:** నూతన సంవత్సర వేడుకలు మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో బుధవారం ఘనంగా జరిగాయి. మహిళలు తెల్లవారుజామునే లేచి తమ ఇండ్ల ఎదుట రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించారు. ప్రజలు ఉదయాన్నే తమ ఇష్ట దైవాలను దర్శించుకొన్నారు. పలు ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలుపుకున్నారు.ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలను పలువురు నాయకులు కలిసి శుభాక్షాంక్షలు తెలిపారు.

**మేడ్చల్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో నేతలు కేటీఆర్‌ను కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డిని బోయినిపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షుడు రాజు, కౌన్సిలర్ తుడుం గణేశ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఎన్జీఓస్ కాలనీలో నిర్మించిన సీఎస్ఐ చర్చిలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని లాలాగూడ సీఎస్ఐ చర్చి ప్రిస్బిటరీ ఇన్‌చార్జి రెవరెండ్ జేమ్స్ సెసిల్ విక్టర్ కార్యక్రమానికి హాజరై బైబిల్ ప్రసంగాన్ని విన్పించడంతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మేడ్చల్ సీఎస్ఐ చర్చి ప్రిస్బెటరీ ఇన్‌చార్జి ఎంజే ప్రభాకర్, చర్చి కమిటీ సభ్యులు ఆడమ్, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, యేసుదాస్, కార్యదర్శి స్వామిదాస్, కోశాధికారి కట్టా బెన్నెట్ సురేందర్, పెరుమల విద్యాసాగర్, భాస్కర్ స్టీవార్ట్ తదితరులు పాల్గొన్నారు.

**బోడుప్పల్:** బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తెలంగాణ భవన్‌కు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**జవహర్‌నగర్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, సతీష్‌కుమార్, సంగీతారాజశేఖర్, యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్,నాయకులు సిద్దులుయాదవ్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ వీరాంజనేయస్వామి ఆలయం, బాలాజీనగర్‌లోని గీతామందిరం, ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగనాయకస్వామి ఆలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. గీతా మందిర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎదులాబాద్ రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస పూజల్లోభక్తులు పాల్గొన్నారు. ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అలంకారప్రాయంగా తీర్చిదిద్దారు.

**రామంతాపూర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అభయాంజనేయస్వామి ప్రసాదం,బొట్టు కేటీఆర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,కొక్కొండ జగన్, తిప్పని సంపత్‌కుమార్, శ్యామ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతన సంవత్సరం పురస్కరించుకొని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



లాలాగూడ సీఎస్ఐ చర్చిలో ప్రార్థన చేస్తున్న ప్రిస్బిటరీ ఇన్‌చార్జి జేమ్స్ సెసిల్ విక్టర్, మేడ్చల్ ప్రెస్బిటరీ ఇన్‌చార్జి ప్రభాకర్, చర్చి కమిటీ సభ్యులు



శామీర్‌పేట మండలంలోని రత్నాలయంలో భక్తుల సందడి



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు



ఎదులాబాద్ లోని శ్రీరంగనాయక స్వామి ఆలయం వద్ద ముగ్గులు వేస్తున్న భక్తులు



మాజీ మంత్రి మల్లారెడ్డిని సన్మానించి, శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు భాస్కర్ యాదవ్, రాజు, మోహన్ రెడ్డి, కౌన్సిలర్ తుడుం గణేశ్

## మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి



ఉప్పల్‌లో గాంధీ కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్.

**రామంతాపూర్,జనవరి 1:** మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఉప్పల్ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్‌లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీమన్నారు. భారత్ యువజన సంఘం మొదటి నుంచి అనేక సేవాకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,యువజన సంఘం నేతలు నర్సింహారెడ్డి,అర్జున్ కార్పొరేటర్లు ప్రభుదాసు, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్,ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



మహిళా మృతదేహం

**జవహర్‌నగర్, జనవరి 1:** గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడ నాషిన్ చెరువులో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... పాత దమ్మాయిగూడ ప్రాంతం లో పుల్లగుర్ల అశోక్‌రెడ్డి పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం తన గేదెలను తాగునీటి కోసం దమ్మాయిగూడలోని శ్మశానవాటిక పక్కన గల నాషిన్ చెరువు వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో సుమారు 40–45ఏండ్ల వయ సు కలిగిన మహిళ మృతదేహం చెరువులో తేలియాడుతున్నట్టు అశోక్‌రెడ్డి గుర్తించాడు. వెంటనే ఆయన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712580147 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**మేడ్చల్, జనవరి 1:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నరేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షాను దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అన్నారు. రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలతో బీజేపీ నైజం బయటపడిందన్నారు. అణగారిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా కలిసి బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని నమ్మే బీజేపీకి రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదని విమర్శించారు. లండన్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గౌరవిస్తున్నారన్నారు. విదేశాల్లో అంబేద్కర్‌ను గౌరవిస్తుంటే దేశంలో మాత్రం అవమానించడం హేయనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ప్రశాంత్, నర్సింగ్ రావు, కొమురయ్య, నాయకులు చంద్రశేఖర్, లత, నర్సింగ్‌రావు, నర్సింహ, బాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

## 51 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**మేడ్చల్, జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు వాహనాల తనిఖీ నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం, సీఎంఆర్ కళాశాల, శామీర్‌పేట, తూంకుంట ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 51 మంది తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ తెలిపారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందస్తుగా మద్యం తాగి వాహనాలు నడపొద్దని హెచ్చరించినా పెడ చెవిన పెట్టిన మందుబాబులు కేసుల పాలు కావాల్సి వచ్చింది.



వాహనాల తనిఖీలను పర్యవేక్షిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ హనుమాన్ గౌడ్

## ఘనంగా లక్ష దీపోత్సవం

**మేడ్చల్, జనవరి1 :** మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు, అయ్యప్ప మాలాదారులు, పట్టణ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని, దీపారాధన చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని, దీపోత్సవంలో భాగస్వాములయ్యారు.



ఆలయంలో దీపాలను వెలిగించిన భక్తులు

## ఉద్యోగం రాలేదని గృహిణి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, జనవరి 1: ఉద్యో గం రావడంలేదని ఒత్తిడికి గురైన ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లో నివసించే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి పప్పాల సతీశ్, వనజాల బాలమణి దంపతులు. కాగా బాలమణి.. గత 10 సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వ ఉద్యోగం కోసం పరీక్షలు రాస్తుంది. అయినా ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త సతీశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 14వరకు మహేశ్వరి అండ్ చందేరి ఫెస్టివల్

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన మహేశ్వరి అండ్ చందేరి ఫెస్టివల్‌ను బుధవారం ఆర్ట్ గ్యాలరీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రారంభించి, ఫెస్టివల్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాలను పరిశీలించారు. ఈ ఫెస్టివల్ జనవరి 14 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. *– కొండాపూర్, జనవరి 1*

**IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE CUM IV ADDL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DIST.**
O.S.No.978 of 2024
Between:
Gajula Swathi @ Bethi Swathi and another ...Plaintiff
AND
The Tahsildar, Ghatkesar Mandal And another
Defendants,
**NOTICE**
To,
All concerned
... Defendant No.2
Please take notice that, the above said plaintiff filed the above suit against The Tahsildar, Ghatkesar Mandal and all concerned for Declaration of Legal heirs before Hon'ble Principal Junior Civil Judge, Medchal Malkajgiri District at LB Nagar vide O.S.No.978/2024. The said suit is coming for your appearance on 07.01.2025.
Hence you are hereby informed to appear before the above said court on 07.01.2025 at 10.30 am., ini person or through your counsel, failing which the matter will be decided in your absence according to law.
**SCHEDULE "A" PROPERTY**
All that i.e., plot No.1/Middle part, 2/Middle, House no.5-1/1/A/1 in Survey No.19, admeasuring 143.5 Sq. yds., situated at Ismailkhanguda village, Ghaktkesar Mandal, Medchal-Malkajgiri District, withi the Jurisdiction of SRO Ghatkesar, bounded by:
North: Plot No.1 Eastern Part and Western part of Northside & plot No.2 eastern part.
South: Plot No.1 Southern Part & plot No.2 southern part.
East: 25 feet wide common passage
West: Neighbors Land.
**(By order of the Court)**
Sd/- **V.BHARATH KUMAR**
Advocate
O/o.H.No.2-2-647/239, Srinivasa Nagar Colony, Near Ayyappa temple, Bagh Amberpet, Hyderabad-500013.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT RAMANNAPET, Dist. Yaadaadri,**
O.S.No.232 of 2020
Between:
Bandarapu Murali Plaintiff
Versus,
Jakku Upender Reddy and others,
Defendants,
To,
1.Jakku Upender Reddy,
2.Jakku Devika, w/o.Upender Reddy, Resident of Plot No.52, H.No.2-85/2, Mallikarjuna Nagar, Peerzadiguda, Medipally, Dist. Medchal-Malkajgiri,
3. Bheemagani Bhaskar Goud, S/o. Narsayya, Occupation-Business, resident of 3-2-63/II/197, New Bhavani Nagar, Near Katamayya Temple, Mallapur, Uppal, Medchal-Malkajgiri.
**SUMMONS BY PUBLICATION**
The above named plaintiff have instituted this suit against your husband by name Jakku Upender Reddy for cancellation alleged General Power of Attorney and cancellation of alleged Sale Deed of Bheemagani Bhaskar and that suit is pending your husband executed the gift settlement Deed in your and you transferred the same to the Bheemagani Bhaskar. since that the Plaintiff filed Petition to implead you in this suit as 4th, and 6th, Respondents/Defendants. And that several times sent the notices to you. But you are avoiding to take the notices Take notice that the above suit stands posted to 28.01.2025, at 10.30 am for your Appearance. You are therefore directed to appear either in person or through an Advocate duly instructed, on aforesaid date. If you fail to appear before the above Hon'ble court at 10.30 am in person, the case will be heard and decided in your absence as per law.
(By the order of the Court)
Sd/- **Vuyyala Hanumanthu Goud, Yadasu Yadaiah,** B.Sc., L.L.B
Advocates,
Ramannapet-508113, Dist. Yadadri, T.G